## నాటు తుపాకి స్వాధీనం: నిందితుడు అరెస్ట్



**కుల్కచర్ల, మార్చి, 1 ప్రభాతవార్త:** నాటు తుపాకి కలిగి ఉన్న ఒ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో కొందరు వ్యక్తులు అడవి పందుల వేటకు అనుమతి లేని నాటు తుపాకి వాడుతున్నట్లు విశ్వసనియ సమాచారం. టాస్క్‌ఫోర్స్ సిఐ అన్వర్‌పాష ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్రామంలోని అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లలో తనీఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అనంతరాములు అనే వ్యక్తి ఇంట్లో నాటుతుపాకి లభ్యం అయిందని తెలిపారు. నాటు తుపాకి గత 60 సంవ్సరాలుగా మాదసు అనంతరాములు తండ్రి నాటి నుండి వాడుతూ వస్తున్నారు. పొలం అడవి సమిపంలో ఉన్నందున నాటి నుండి చేటి వరకు అవగాహన లేకపోవడం కారణమని తెలుస్తోంది. అనంతరం అదుపులోకి తీసుకోని విచారించాగా అడవి పందులు, కుందేలు, తదితర వేటకు తుపాకిని వినియోగిస్తున్నట్లు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పరిగి సబ్ జైలకు తరలించారు. పుర్తిస్తాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్ రమేష్ కుమార్ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ముగిసిన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**మోమిన్‌పేట్, మార్చి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం సామూహిక బోనాలు, నైవేద్యాలు సమర్పించి రాత్రి స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. రాత్రి రథోత్సవ కార్యక్రమం గ్రామ హనుమాన్ మందిరం నుండి భాజాభజంత్రీలు, భజనలు, ఆటపాటలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసి, హైదరాబాద్ నగరానికి చెందిన హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనతో బయలుదేరి పులిలొంకలో వెలసిన ఆలయం వరకు శనివారం ఉదయం వరకు రథోత్సవం నిర్వహించారు. ఉదయం కళ్యాణోత్సవం ఆలయ శిల్పి కీర్తి శేషులు పరమదాసు స్వామి ఆశీస్సులతో కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రథోత్సవ దృశ్యం

### నేటితో ముగియనున్న డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరం- రాహుల్ పర్యటనకు ప్రాధాన్యం

# కీలక నిర్ణయాలు?



**డిసిసి చీఫ్‌లతో ముఖాముఖి కానున్న రాహుల్**
**పార్టీ వ్యవహారాలపై ఇక్కడి నుంచే కీలక నిర్ణయాలు**
**రాజ్యసభ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశం**
**సామాజిక అంశాలు, పార్టీ విధేయత తదితర అంశాల ప్రాతిపదికన ఖరారు**

ప్రభాతవార్త, **వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన అత్యం త ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనెల 2వ తేదీన అనంతగిరిలో డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఆయన కేవలం డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు కార్య క్రమానికే పరిమితం కాకుండా పలు కీలక నిర్ణయాలను ఇక్కడే తీసుకుంటారని పార్టీవర్గాల సమాచారం. రాష్ట్రంలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్య ర్థుల ఎంపిక చేయనున్నారని భావిస్తున్నారు. సామాజిక అంశాలు, పార్టీ విధేయత తదితర ప్రాతిపదికన అభ్యర్థులను ఖరారు చేస్తారని అంటున్నారు.

**రోడ్డు మార్గాన హరిత రిసార్టుకు..**

రాహుల్ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరు కుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వికారాబాద్‌కు బయలుదేరుతారు. కేవలం 10 నిముషాల వ్యవధిలో వికారాబాద్ చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన హరిత రిసార్టుకు వస్తారని పార్టీవర్గాలు తెలి పాయి. సాయంత్రం 4:30 గంటల వరకు డిసిసి అధ్యక్షులకు దిశానిర్దేశం చేస్తారు. వారి కుటుంబాలతో ఫొటో సెషన్‌లో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు శంషాబాద్‌కు చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. రాహుల్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పూర్తి చేశారు.

**తాండూరు–హైదరాబాద్ ప్రయాణికులకు దారి మళ్లింపు?**

భద్రతా వైఫల్యాలు తలెత్తకుండా పోలీసుశాఖ అసాధరణ రీతిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులకు దారి మళ్లిస్తారని సమాచారం. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశించారు. ఆమె పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ స్వయంగా భద్రతపై సమీక్షించినట్లు అధికారవర్గాల సమాచారం.

**పది రోజులు.. పది లక్ష్యాలు**

అనంతగిరిలో జరుగుతున్న డిసిసి అధ్యక్షుల 10 రోజుల శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 2వ తేదీతో ముగియనున్నాయి. ఏఐసీసీ ప్రతినిధి సచిన్ రావు పర్యవేక్షణలో సంఘటన్ సృజన్ అభియాన్ పేరుతో ఫిబ్రవరి 21న ప్రారభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావడం, ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన

మిగతా 4లో





## నేడు వికారాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**వివిఐపిల పర్యటన నేపథ్యంలో వాహనాల మళ్ళింపు : జిల్లా ఎస్పి స్నేహామెహ్రా**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** వివిఐపిల పర్యటన నేపథ్యంలో సోమవారం వికారాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరి హరిత రిసార్టుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర ప్రముఖులు పర్యటించ నున్న నేపథ్యంలో, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు, ట్రాఫిక్ నిర్వహణ ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలను, తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గు

మిగతా 4లో



## జన జాగృతే మన లక్ష్యం

**ఎన్నికల కోసమే పార్టీ అనుకోకండి- క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం అవుతూ ప్రజల్లో మమేకమవ్వండి - నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి - డిసిసిలకు మీనాక్షి నటరాజన్ పిలుపు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** క్షేత్రస్థాయిలో మరింత పటిష్టమంతం అవుదామని కాంగ్రెస్ అధ్యక్షులకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఉద్బోధించారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి రిసార్టులో ఆదివారం జరిగిన డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. గ్రామాల్లో ఇంకా అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని గుర్తు చేశారు. కుల, మత వైషమ్యాల వల్ల ప్రజలు అభివృద్ధి దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాలను జాగృతం చేసేందుకు ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల కోసమే పార్టీ అనుకోవడం పొరపాటన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళికా బద్ధంగా డీసీసీలు ముందుకు సాగుతూ పటిష్టమంత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఆమె సూచించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ కూడా పలు అంశాలపై మాట్లాడారు. 9 రోజుల పాటు సాగిన శిక్షణ శిబిరం గురించి డీసీసీ అధ్యక్షులను అడిగి తెలుసుకున్నారు.

## రాజీవ్ రహదారి విస్తరణకు లైన్‌క్లియర్

**భూములు ఇచ్చేందుకు రైతుల సుముఖత**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1, ప్రభాతవార్త :** రాజీవ్‌రహదారి వెడల్పు (విస్తరణ) కోసం భూములు ఇచ్చేందుకు రైతులు, యజమానులతో అధికారులు జరిపిన చర్చలలో వారు సుముఖత వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సమక్షంలో డిఎల్‌ఎన్‌సి సమావేశం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్‌ఎన్‌సి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట వరకు రాజీవ్‌రహదారి విస్తరణ పనులు చేపడుతున్నందున దీనిలో భాగంగ పోతాయిపల్లి అవార్డు పాస్ అయిందని, రాజీవ్‌రహదారికి భూమి ఇవ్వటానికి లోతుకుంట రైతులు, స్థల యజమానులు స్వచ్ఛందంగా ముందుకు రావటం హర్షణీయమని అన్నారు. తమ భూమి ఎంతో విలువైన దని, దానికి తగినట్లుగా మంచి రేటు (సుమారు రూ.1.50,000వరకు) ఇవ్వాలని రైతులు కలెక్టర్‌ను కోరగా కలెక్టర్ స్పందిస్తూ గత మూడు సంవత్సరాలుగ లోతుకుంటలో ఎలాంటి క్రయవిక్రయాలు జరగలేదని అందుకుగాను అల్వాల్ సబ్‌రిజిస్ట్రార్ రికార్డులలో ఆ ప్రాంతానికి సంబంధించిన ధరలను పరిగణలోకి తీసుకుని మంచి రేటు నిర్ణయించామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తరపున రైతులకు అత్యుత్తమ రేటు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ నిర్ణయంతో రైతులు, యజమానులు సంతృప్తిని వ్యక్తం చేసి అంగీకారానికి తెలిపినట్లు వివరించారు. దీంతో లోతుకుంట డిఎల్‌ఎన్‌సి సమావేశం సఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్ఎ (ఇండ్స్)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మాలతి, హెచ్ఎండిఏ అధికారులు, అల్వాల్ తహసీల్దార్ రాములు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి



మాట్లాడుతున్న అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహిని మోహన్ మిశ్రా, జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి

**రసాయనిక రహిత వ్యవసాయమే**

## దేశానికి దిక్సూచి కావాలి

**అఖిల భారత కిసాన్ సంఘ్ పిలుపు**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:** ఆర్గానిక్ వ్యవసాయ పద్దతుల ద్వారానే పంటలు పండించే విధంగా దేశవ్యాప్తంగా రైతులకు తర్ఫీదు ఇవ్వాలని అఖిల భారత్ కిసాన్ సంఘ్ సర్వసభ్యసమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యా కేంద్రంలో మూడు రోజుల పాటు అఖిల భారత కిసాన్ సంఘ్ సర్వసభ్య సమావేశం ఆదివారం ముగిసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 800 మందికి పైగా రైతు ప్రతినిధులు హాజరైనట్లు జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి తెలిపారు. సమావేశంలో వ్యవసాయం లాభాసాటి కావడంతో పాటు నాణ్యమైన రసాయన రహిత పంటలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సమావేశంలో తీర్మానించినట్లు అఖిల భారత కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మోహని మోహన్ మిశ్రా అన్నారు. సేంద్రీయ వ్యవసాయ పంటల ద్వారానే అన్ని రకాల పండించాలని కల్తీలేని వ్యవసాయ విధానం ద్వారా దేశం రోగరహితంగా ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో సంఘం బలోపేతం కావడానికి రైతుల సంఖ్యను పెంచుకోవడంతో పాటు రైతుల కొరకు కేంద్రప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్రా ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడం చేస్తుందని అన్నారు. రైతులకు లాభాసాటి వ్యవసాయంతో పాటు రసానియక రహిత పంటలు పండించే విధంగా చర్యలు చేపట్టాలని సమావేశంలో పలు తీర్మానాలు అమోదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సంఘటన కార్యదర్శి దినేశ్ కులకర్ణి, దోనూరు రాము, రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు, ప్రచారక్‌లు ఎవి. రావు, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, భాను శర్మ, రేసు లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, కొంతం అంజిరెడ్డి ఆయా ప్రాంతాల నుండి విచ్చేసిన అఖిల భారత కిసాన్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.



హాజరైన కిసాన్ సంఘ్ ప్రతినిధులు

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

**తహసీల్దార్ సుచరితకు వినతిపత్రం**

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం మత్సకారులకు అందించనున్న సంక్షేమ పథకాలను కూడ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటంలో నిర్లక్ష్యం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని మహిళా శక్తి వాయిస్ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమావతి డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుచరితను ఆ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమావతి, పలువురు నాయకులతో, మత్స్యకారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా శక్తి వాయిస్ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమావతి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలు అందించాల్సి ఉండగ వాటిని కూడ అమలు చేయటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మత్సకారుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడ మత్స్యకారులకు అందించటం లేదని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆమె విమర్శించారు. సరైన సమయంలో మత్సకారులకు చేపపిల్లల విత్తనాలు పంపిణీ తగు మోతాదులో ప్రభుత్వం అందించటం లేదని, మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని ఆమె అన్నారు. చెరువుల చుట్టు ఉన్న ఎఫ్‌టిఎల్ భూములను గుర్తించి వాటికి తగు రక్షణ కల్పించాలని, వాటి రక్షణ లేక ఎఫ్‌టిఎల్ పరిధిలో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆమె వివరించారు. చెరువు,కుంటల్లో ఎఫ్‌టిఎల్ పరిధిలో మట్టితవ్వకాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్నం భోజనంలో చేపలను అందిస్తామని ప్రతిపాదనలు చేసిందని, దాని గురించి కూడ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఎన్.హైమావతి అన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న పై తెలిపిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, మత్సకారులకు అందాల్సిన సంక్షేమపథకాలను అందించాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి మత్సకారులకు అందించే సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకోవాలని మహిళా శక్తి వాయిస్ సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నట్లు అధ్యక్షురాలు ఎన్.హైమావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్సకార సంఘం నాయకులు, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మహిళా శక్తి వాయిస్ సంఘం అధ్యక్షురాలు హైమావతి

## 'పేపర్ లీకేజీ' పునరావృతం కావద్దు

**తాండూరు ఎమ్మెల్యే సీరియస్**

**త్వరలో విద్యాధికారులతో సమావేశం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** టెన్త్ పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టాలని ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతో కుమ్మక్కైన కొంతమంది అధికారులు ప్రతియేటా పదోతరగతి ప్రశ్న పత్రం ముందస్తుగానే లీక్ చేశారని ఆరోపణలు వచ్చాయి. మూడేండ్ల క్రితం ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు వాట్సాప్ ద్వారా టెన్త్ ప్రశ్నాపత్రం ముందుస్తుగానే బయటకు పంపించారు. అయితే, ఆ సంఘటనలో వారిద్దరిపైనే కాకుండా చేయని నేరానికి మరో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్నారు. అప్పటి విద్యాశాఖ మంత్రి పీ.సబితారెడ్డి వాస్తవాలను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో పునర్విచారణ జరిపించారు. దాంతో ఇతర మండలాల నుంచి డ్యూటీకి వచ్చిన ఇద్దరు ఉపాధ్యాయుల ప్రమేయం లేదని విచారణలో తేల్చారు. తాండూరు పట్టణంలోని నెంబర్ వన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులే కీలకపాత్రధారులను నిర్ధారణకు వచ్చారు. దీని వెనక సూత్రధారుల పేర్లు కూడా బయటకు వచ్చినా పోలీసులు వారిని తప్పించినట్లు ఆరోపణలు వచ్చాయి. విద్యాశాఖకే మాయని మచ్చ తెచ్చిన సదరు అధికారులు తప్పించుకున్న సంఘటన తాజాగా మళ్లీ చర్చనీయంగా మారింది. ఈసారి కూడా టెన్త్ పరీక్ష పత్రం లీకేజీ అవుతుందని ప్రచారం సాగుతోంది.

## అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

**అధికారులకు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం**

**కొడంగల్, మార్చి1, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో కొడంగల్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వికారాబాద్, నారాయణపేట్ జిల్లాలకు సంభందించి సంభందిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కొడంగల్, నారాయణపేట్‌కు సంభందించిన రోడ్ల నిర్మాణ పనులు, ఎలక్ట్రిసిటి, త్రాగునీరు, భగీరధ మిషన్ పైపులు, పంచాయ తీరాజ్, ఆర్అండ్‌బీ, టీజిఇడబ్ల్యు డి,సి పబ్లిక్ హెల్త్ శాఖల ద్వారా ఇప్పటికూ మంజూరైన వివిధ నిర్మాణ పనులు ప్రారంబించిన వాటిని, పూర్తి అయిన పనులను అనుకున్న లక్ష్యం మేరకు పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇడబ్ల్యూఐడిసి ద్వారా మంజూరై మొదలు పెట్టిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఏదైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని, ఆర్అండ్‌బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంభందించిన పనులను త్వరలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. చేసే పనిలో ప్రోగ్రెస్ ఉండాలని, నిర్మాణ పనులకు సంభందించిన ఫోటోలు పంపించాలని సూచించారు. అనంతరం టిజిఇడబ్ల్యుయు ఐడిసి ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు, దుద్యాల మండలానికి సంభంచిన ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్ నిర్మాణ పనులను హకీంపేట్ రోడ్డు నిర్మాణ పనులకు సంభందించి ఎడ్యూకేషన్ హాబ్ నిర్మాణం యొక్క ప్లాన్‌ను పరిశీలించిరు. జరుగుతున్న ప్రతి పనికి సంభందించిన పనులు జరుగుతున్న క్రమంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా వేసవి కాలం ఉన్నందున త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. ముందుగా కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి వివిధ అభివృద్ది పనుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ సుదర్శన్, ఆర్అండ్‌బి ఈఈ శ్రీధర్‌రెడ్డి, ఎలక్ట్రిసిటి ఎస్ఈ రవిప్రసాద్, ఈడబ్ల్యుఐడిసి ఈఈ, కొడంగల్ నారాయణపేట్ సంభందించిన ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డీఈలు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

# చేసిన హామీలను అమలు చేస్తున్నాం

-మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని దశల వారిగా అమలు చేస్తున్నామని మెదక్ బిజెపి ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. చేసిన హామిలో భాగంగా బీహెచ్ఈఎల్ ఎంఐజి సొసైటీ నుంచి తెల్లాపూర్ సాయిబాబా ఆలయంకు వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) ట్రాఫిక్ అవసరాలను తీర్చలేకపోతుండటంతో రైల్వే అధికారులతో చర్చించి కొత్త ఆర్‌యుబిను అధికారికంగా మంజూరు చేయించామని గుర్తు చేశారు. కొత్త ఆర్‌యుబి నిర్మాణానికి అవసరమైన రోడ్డు విస్తరణకు ఆదివారం స్థానికులతో చర్చించి ఒప్పించామన్నారు. తెల్లాపూర్ ఎంఐజి నుంచి ఆర్‌ఆర్ 7 ప్రాంతానికి ఎలాంటి రోడ్డు కనెక్టివిటి లేనందున కొత్త రైల్వే ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని,


స్థానికులతో మాట్లాడుతున్న మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

తెల్లాపూర్ వరకు ఆగుతున్న రైళ్లను ఈదుల నాగులపల్లి వరకు విస్తరించేందుకు దక్షిణ మధ్య రైల్వే జీఎంతో చర్చించనున్నామన్నారు. పటాన్‌చెరు ఇక్రిశాట్ ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన ఆర్‌ఆర్ 7 వరకు, ఈఎస్ఐ ఆసుపత్రి ముందు నుంచి అన్నమయ్య కాలనీ నుంచి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి జిహెచ్ఎంసి, బీహెచ్ఈఎల్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి అయ్యేలా చొరవ తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో దిశా కమిటి సభ్యులు కాసాల సుధాకర్, బిజెపి నాయకులు మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, బాలాజీ, లచ్చిరామ్ నాయక్, ఎంఐజి సొసైటీ అధ్యక్షులు అజీమ్, కంజర్ల కృష్ణమూర్తి చారి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే సింగపూర్ సాంకేతికతో రక్షిత నీటి సరఫరా

-అందరి సహకారంతో జిల్లాలోనే ఉత్తమ పంచాయతీగా నిలపడమే తన లక్ష్యం

**కౌడిపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:** తనకు జన్మనిచ్చిన సొంత గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి, తాను నమ్ముకున్న పార్టీ నాయకులు సర్పంచుల ఎన్నికల్లో మద్దతు తెలుపకున్న మనోధైర్యంతో యువజన సంఘాల సభ్యుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరపున ఒంటరి పోరాటం చేసి భారీ మెజార్టీతో విజయం సాధించిన కౌడిపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు గ్రామ ప్రజల మౌళిక వసతులైన నీరు, ఆరోగ్యం, వీధి దీపాలంకరణ, మురికి కాలువ పూడిక తీతతోపాటు దోమల నివారణలో ఫాగి పొగ వేయుటతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తూనే, తోటి సర్పంచులకు స్ఫూర్తిదాయకుడిగా నిల్చుతున్నాడు. సర్పంచుల ఎన్నికలు జరిగి రెండు నెలల పూర్తి కావస్తున్న అభివృద్ధి పథంలో నడిపించుటకు గానుతన సాయశక్తుల కృషి చేస్తున్నాడని అనడానికి అతిశయోక్తికలదు. ఎన్నికల నామినేషన్ల ప్రారంభం కాక ముందే త్రాగునీటి సమస్యపై దృష్టి సారించి తన సొంత డబ్బులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోరు వేయించి, కొత్త కాలనీ వాసులకు నీటిసమస్య తీర్చిన వ్యక్తిగా నిల్చిపోయాడు. గెలిచిన వెంటనే మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసుకోనే దర్గా వద్ద నీటి సమస్య తీర్చుటలో బోరు వేయగా పుష్కలంగా నీరు రావడంతో బోరుమోటార్ సైతం బిగించి, మైనార్టీల దహార్తీ తీర్చినాడు. మండల కేంద్రమైన కౌడిపల్లి బాలురబాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్యకారణంగా మధ్యాహ్నా భోజనంకు ఇబ్బందులు ఉన్నట్లు విద్యార్థులు సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు వద్ద తెలియజేయగానే వెంటనే బోరు వేయించి, నీటి సరఫరా పైపులైన్లు బిగించి రక్షిత నీటి ట్యాంక్‌కు బిగించి విద్యార్థులకు అండగా నిల్చిన మహానీయుడు. గ్రామ పూర వీధులు గత పాలకుల పుణ్యమా రోజుల తరబడి కారుచీకటి కమ్ముకుని రాత్రులందు ప్రజలు తిరుగుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు, ప్రజలకు నిరంతరం రాత్రులందు విద్యుత్తు దీపాకాంతులతో వెలుగుతూ ఉండేందుకు గాను ప్రయివేట్ ఎల్ఈడి బల్బులు కంపెనీతో ఐదు సంవత్సరాల కాలపరిమితిపై ఒప్పందం కుదుర్చుకుని గ్రామపూర వీధుల గుండా ఎల్ఈడి విద్యుత్తు దీపాలను వెల్గించిన ప్రకాశదాతగా సర్పంచు ప్రజల మనస్సులను గెల్చుకున్నాడు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కూడ తన కంటూ ఒక బాధ్యత ఉందని భావించి, గ్రామంలోని అన్ని మురికి కాలువలలో పూడికలు తీయించి, దోమల సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా దోమల నివారణ మందును ఫాగి యంత్రం చేత ఊరుమొత్తం పొగ వేయించాడు. బతుకమ్మ తాండలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహారీ గోడ నిర్మాణం లేక అటవీ ప్రాంతం దగ్గరలో ఉండటంతో విషసర్పాలు తిరుగుతున్నట్లు తాండ వాసులు, ఉపాధ్యాయులు సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడు దృష్టికి తీసుకురాగానే ప్రత్యేక నిధులతో ప్రహారీ గోడనిర్మాణం పనులు వేగవంతం చేయించారు. అంతే కాదు త్వరలోనే సింగపూర్ దేశ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షిత నీటి ట్యాంకుల వద్ద నీటిని ట్యాంక్‌లోకి పంప్ చేసే పైపులకు నీటి శుద్ధ యంత్రాలను బిగించి నీటిని శుద్ధి చేసిన తర్వాతనే ట్యాంక్‌లో నీటితో నింపిన పిదప గ్రామస్థులకు త్రాగునీటిని సరఫరా చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతనికి ఎల్లప్పుడు తోడుగా గ్రామ ఉపసర్పంచ్ ఓబలాషి శ్వేత మల్లికార్జున్ గౌడు, కార్యదర్శి వెంకటేశం, కారోబార్ యేల్లం, జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, నాండ్ల వెంకటేశం గుప్తా, కుర్మసంఘం జిల్లా నాయకులు బోంబాయి లక్ష్మన్ యాదవ్, గ్రామ పెద్దలు చంద్రం దుర్గాగౌడు, పుండరీకం గౌడు, ఓబలాషి రమేశ్ గౌడు, పొన్నం మనోహర్ గౌడు, ఓబలాషి సత్యనారాయణగౌడు, బచ్చలి నాగరాజు, భూమయ్య పటేల్, సంధ్యగల్ల మల్లేశం, సుభాష్ గౌడు, కిషోర్ గౌడు, వెంకటేశం గౌడు, దర్జి చంద్రం, ఉడుత రాజు, రసూల్, హైమద్, అన్వర్, వార్డు సభ్యులు దేవేందర్ కుమార్, మక్బూల్, అజ్మీర రమేశ్, రాజురెడ్డి, సంధీప్ కుమార్, బర్ల మహేశ్, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్, బీస పురుషోత్తం, మొల్ల పాషా, వీరేశం గౌడు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.


కోసి వీధులలో ఫాగి మందు స్ప్రే చేయిస్తున్న జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన హరీష్‌రావు

**చిన్నకోడూరు/సిద్దిపేట రూరల్, మార్చి 1,ప్రభాతవార్త :**
చిన్నకోడూరు మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బోడిగే అనసూయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదివారం పాల్గొన్నారు. ఆమె జ్ఞాపకార్థం కుమారులు గ్రామానికి వైకుంఠరథం, శవపేటికను హరీష్‌రావు సమక్షంలో అందజేశారు.


సిద్దిపేటలో బిఆర్ఎస్ నాయకులు మోహిజ్‌ను పరామర్శిస్తున్న హరీష్‌రావు

అనసూయమ్మ సర్పంచ్‌గా పని చేసిన సమయంలో గ్రామాన్ని అన్నింటిలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కూర మాణిక్యరెడ్డి,కాముని శ్రీనివాస్,మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**

సిద్దిపేట పట్టణంలోని సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మోహిజ్ తల్లి మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. నారాయణరావుపేట మండలని వివిధ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ కవిత మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి తల్లి మునిగేల కిష్టయ్య తల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అలాగే పార్టీ నాయకులు రాజేందర్‌గౌడ్, భూమ్రాజ్ తండ్రి చనిపోగా ఆయా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. బ్యాగరి పర్శరాములు తల్లి చనిపోగా, శ్రవణ్ ఆత్మహత్య చేసుకోగ బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయడిపన పార్టీ నాయకులు రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి రూ.5 వేల ఆర్థిక సహాయం

**సిద్దిపేట అర్బన్, మార్చి 1,ప్రభాతవార్త :**
సిద్దిపేట పట్టణంలోని 41వ వార్డుకు చెందిన అంబటి రమేష్ ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బి.రమేష్ ఫౌండేషన్ సభ్యులు బాసంగారి వెంకట్ మానవత్వాన్ని చాటుకున్నారు. త్రీవ ఆర్థిక ఇబ్బందులో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.5 వేలు అందజేశారు. అంబటి రమేష్ ఆనారోగ్య పరిస్థితిని మెదక్ ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బి,రమేష్ ఫౌండషన్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కెమ్మసారం సంతోష్, భోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మారెడ్డి గూడెంను సందర్శించిన ఆదాయపు పన్ను శాఖ జేసి

**చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడంను ఆదివారం



బొమ్మారెడ్డి గూడెంను సందర్శిస్తున్న ఆదాయపు పన్ను శాఖ జేసి సుధాకర్

ఆదాయపు పన్ను శాఖ సంయుక్త కమీషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించారు. జేసి సుధాకర్ నాయక్ గ్రామంలో పర్యటించి పల్లె ప్రకృతి వనంలో శ్రమదాన కార్యక్రమంలో నిర్వహించారు. గిరిజన బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. గ్రామస్థులు ఐక్యమత్యంతో ఉంటూ గ్రామాభివృద్దికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్‌నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానందరెడ్డి, గోపాల్‌రెడ్డి, గణపతి నాయక్, కిట్టు, సర్వన్, నందులాల్, సురేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహా, రాజు, సురేందర్, ఆనంద్, సంతోష్, విజయ్,, సంగ్య, లోకేష్, బాల, సుభాష్, అవినాస్, విగ్య, హీరసింగ్‌లు పాల్గొన్నారు.

## డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, మార్చి 1, ప్రభాతవార్త:** డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం భారతీ నగర్ డివిజన్ పరిధిలో డిఎంఎస్ సమృద్ధి సంస్థ ఫౌండర్ డాక్టర్ అశ్లీషా ఏదల ఏర్పాటు చేసిన డిజిటల్ మార్కెటింగ్ ప్రదర్శలను గోదావరి అంజిరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ డిఎంఎస్ సమృద్ధి సంస్థ మహిళలకు డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో 8 సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు మార్కెటింగ్ చేసే తీరుపై అవగాహన కల్పించడం శుభపరిమాణమన్నారు. కార్యక్రమంలో డిఎంఎస్ సంస్థ అధ్యక్షురాలు రమా శ్రీనివాస్, గ్రోత్ అధికారి వాసంతి చందా, ట్రైనింగ్ అధికారరి సుజిత్, కోశాధికారి అనిత, సభ్యులు జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

## పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోసానిపల్లిలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపిడిఓ కె శంకర్‌లు పాల్గొని ప్రజలకు పౌర హక్కులు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. పౌర హక్కులను పరిరక్షిస్తూనే మరో వైపు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. సమా జంలోని ప్రతి ఒక్కరికి సమానత్వం, స్వేచ్ఛా , మత స్వేచ్ఛ, సాంస్కృతిక విద్యా హక్కు లను రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె రేణుక బాలరాజ్, ఆర్ఐ ప్రమోద్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి సుకన్య పాల్గొన్నారు.



పోసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కిష్టయ్య

## స్కీమ్‌లను బంద్ చేస్తూ ... స్కాంలను ఓపెన్ చేసింది కాంగ్రెస్

కోహీర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం హరీష్‌రావు

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీలో ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేసిన హామీలైన పెన్షన్‌లు, రైతు బంధు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల్లో తులం బంగారం హామీలను చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకువచ్చిన స్కీమ్‌లను బంద్ చేస్తూ స్కాంలను ఓపెన్ చేశాడని విమర్శించారు. కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డుల నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగెస్ సర్కార్ విఫలం

-కేసిఆర్‌ను తిట్టడంపై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదు

-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని రాంనగర్, కుమార్ హోటల్, పస్తాపూర్ కమాన్‌ల వద్ద ఏర్పాటు చేసిన వీధి ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఫెన్షన్లు 4వేలకు పెంచుతామని, రైతు బంధు, మహిళలకు 2500 పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో 1లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామని చేసిన హామీలను అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు అవుతున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలో అన్ని కుల సంఘాలకు స్థలాలతో పాటు భవనాల నిర్మాణానికి కోటి రూపాయలను మంజూరు చేశామని గుర్తు చేశారు. హజాపూజ్ షాదీ ఖానాలకు కోటి రూపాయలను మంజూరు చేస్తే సంగం నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వాపస్ చేసిందని విమర్శించారు. కేసిఆర్ హయాంలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్, ఇంటింటికి నల్ల ఏర్పాటు చేశామన్నారు. బిఆర్ఎస్ వల్లే అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించిందన్నారు.

**–బిజెపి ఓటేస్తే మోరిలో వేసినట్టే...**

మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు మురికి కాల్వలో వేసినట్టే అవుతుందని, బిజెపితో ఒరిగేమి లేదన్నారు. బిజెపి పైసాకు కూడా అమ్ముడు కాదని విమర్శించారు. మహారాష్ట్రలో ఎంఐఎం పార్టీ బిజెపితో మున్సిపల్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని డిప్యూటీ మేయర్ పదవిని తీసుకుని సెక్యూలరరిజానికి తూట్లు పొడిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓట్లతో బుద్ధిచెప్పాలని సూచించారు. మొన్సిపల్ ఎన్నికల్లో 37వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్‌కు పంపాలని, మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మానిక్‌రావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఎం వేణుగోపాల్, ఎండి తంజీం, సయనయద్ మోయుద్దీన్, స్రవంతి నామకిరణ్, మంజుల, ముత్యాల శివకుమార్, మహిపాల్ విజయలక్షి, పురుషోత్తంరెడ్డి పుష్ప, ఎన్ విజయలక్ష్మి, జహీర్ అలీ, యాకూబ్, బండి మోహన్, అబ్దుల్లా, నాయకులు నామ రవికిరన్, తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**సదాశివపేట,మార్చి 1 (ప్రభాతవార్త):** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగానిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న


విజయిభవ ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

## విద్యార్థుల స్థితిని గతిని మార్చేదే పదోతరగతే

-మంచి మార్కులతో పాసైతే మీ రాత మారుతుంది

-ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తారు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
విద్యార్థుల స్థితిని గతిని మార్చేదే పదో తరగతేనని..మంచి మార్కులతో పాసైతే మీ రాత మారుతుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టెన్త్ విద్యార్థులకు విజయిభవ ప్రేరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా నిలుస్తుందని..టెన్త్ ఫలితాల్లో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ యేడాది టెన్త్ ఫలితాల్లో సిద్దిపేటను మొదటి స్థానంలో నిలిపి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. టెన్త్ జీవితంలో ఒక మెట్టు అన్నారు. నియోజకవర్గంలో 2875 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయబోతున్నారని వివరించారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్ ఉంటుందని మంచి మార్కులు సాధిస్తే ఐ ప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని తెలిపారు. స్వంత ఖర్చులతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేయించానని పేర్కొన్నారు. బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్‌లో స్థానం సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం


మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మార్చి 1,ప్రభాతవార్త :**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరు పర్శరాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 యేండ్లు అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించమంటే అమరుల త్యాగాల మూలంగానేనని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు, గౌడ సంఘం, స్వేరో నాయకులు చింతకింద పర్శరాములు,మోదుంపల్లి రాజు, బెజ్జంకి శంకర్, బోనగిరి చంద్రయ్య, చిలుముల రవీందర్, లింగాల శ్రీనివాస్, బోనగం రమేష్, బొర్ర సురేష్, ఉప్పులేటి బాబు, సుంచు సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ళలో ఉచిత కంటి వైద్య శిబిరం


ఉచిత కంటి వైద్య శిబిరం కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మార్చి 1,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామంలో క్లియర్ విజన్ కంటి ఆసుపత్రి హైదారాబాద్, ప్రేరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ నవీన,ఎన్.వి. సుభాష్‌ల సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య ప్రారంభించి మాట్లాడారు, ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు పాడి గేదె మృత్యువాత

**కోహెడ, మార్చి 1,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని కోహెడలో ఆదివారం పాము కాటు వేయడంతో పాడి గేదే మృత్యువాత పడింది. అదే గ్రామానికి చెందిన వేల్పుల మల్లయ్య వ్యవసాయం బావి వద్ద రోజు మాదిరిగానే గేదేను కట్టివేసినట్లు బాధితుడు తెలిపారు.వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా పాడి గేదే పాముకాటు వేయడంతో మృత్యువాత పడినట్లు గుర్తించారు. పాడి గేదే మృతి చెందడంతో త్రీవ నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరారు.


పాము కాటుకు మృత్యువాత పడిన పాడి గేదే


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

## ఘనంగా మల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ కాచవాని సింగారంలో ఆదివారం జరిగిన శ్రీ మల్లి కార్జున స్వామి కల్యాణోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. గ్రామస్తులు ప్రతియేటా స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు యేరుకల దుర్గారాజు గౌడ్, సామల సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకున్న నేతలు

## నల్లపోచమ్మ ఆలయంలో..

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి డివిజ న్ పరిధిలోని సుతారిగూడ గ్రామంలో నల్ల పోచమ్మ ఆల యం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకుడు సురేందర్ ముది రాజ్, నాయకులు భాస్కర్ ముదిరాజ్, వీరస్వామి, వినోద్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, హరిబాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా ఈ శిబిరం సాగుతోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 75 మంది డిసిసి అధ్యక్షులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. హాజరైన వారిలో తెలంగాణ నుండి 36 మంది.. ఎపి నుండి 41 మంది ఉన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం.. సోషల్ మీడియా మేనేజ్మెంట్, డిజిటల్ క్యాంపెయినింగ్, ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టే వ్యూహాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యలపై పోరాటం చేయటంతోపాటు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడంపైనా అవగాహన కల్పించారని సమాచారం. తొలి రోజు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో నేతలు క్రమశిక్షణతో ఉండాల్సిన ఆవశ్యకతను విశదీకరించారు. మనలో మనకు గొడవలు ఉంటే క్షేత్రస్థాయి కార్యకర్తలు నష్టపోతారని హెచ్చరించారు. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.

## వికారాబాద్‌లో ట్రాఫిక్ మళ్లింపు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గలు అయినా బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్డు, మెరినాట్స్ మీదుగా జైదుపల్లికి వెళ్ళే రోడ్డు మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్ళించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్ఏపీ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం, వారిని తీసుకురావడం..తీసుకెళ్లే వాహనాల కోసం కాలేజ్ ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్ట నున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్ల ఎ గమనించి పోలీస్ అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనల ఎ పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ట్రాఫిక్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్ ఎ లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## బిర్కడ్ ఫ్యామిలీకి 'విప్' ఓదార్పు

**తాండూరు, మార్చి 1 ప్రభాతవార్త :** తాండూరు రాజకీయ దిగ్గజం బిర్కడ్ భరత్‌భూషణ్ క్రియాశీల రాజకీయాల్లో ఒకరని ప్రభుత్వ విప్ డాక్టర్ పీ.మహేం దర్‌రెడ్డి కొనియాడారు. తన 32 ఏళ్ల రాజకీయ ప్రస్థా నంలో భరత్ భూషణ్ వెన్నంటి ఉన్నారని కొనియాడారు. ఆయన లేని లోటు జీర్ణించు కోలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఆదివారం విప్ మహేందర్‌రెడ్డి తాండూరుకు విచ్చే వారి కుటుంబాన్ని ఓదార్చారు. భరత్ భూషణ్‌తో ఉన్న అనుబంధాన్ని ఆయన నెమరు వేశారు. ఆయన ఆదర్శంతో అనునిత్యం కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న భూషణ్ వారుసులు బిర్కడ్ ఉష, బిర్కడ్ రఘు, బిర్కడ్ వినయ్‌లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత కరణం ఉన్నారు.

## పేపర్ లీకేజీ పునరావృతం కావద్దు

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై మూడు రోజుల క్రితం 'వార్త' దినపత్రిక 'లీకు వీరులు' శీర్షికన ప్రత్యేక కథనం వెలువరించింది. అందుకు స్పందించిన తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహరరెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. అప్పట్లో పేపర్ లీకేజీకి కారకులెవరని కొంతమంది ఉపాధ్యాయ నాయకుల ద్వారా విషయం రాబట్టినట్లు సమాచారం. అలాంటి వారిని పరీక్షలకు దూరం చేయాలని మండిపడ్డారని తెలిసింది. ప్రస్తుతం పరీక్షల సమయం ఆసన్న మవుతుండగా అధికారులకు అనుకూలమైన ఉపాధ్యా యులకు పరీక్షల బాధ్యతలు అప్పగిస్తున్నారని తెలిసింది. ఇది గమనించిన యూనియన్ నాయకులు ఎమ్మెల్యే చెవిన వేశారని సమాచారం. ఫలానా టీచర్లు విధుల్లో ఉంటే మళ్లీ పేపర్ లీకేజీ అయ్యే ఛాన్స్ ఉందని పూసగుచ్చినట్లు తెలిసింది. కొన్ని ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాల అనైతికత ఒప్పందం వల్ల పేపర్ బయటకు వస్తుందని చెప్పినట్లు సమాచారం. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సీరియస్‌గా తీసుకున్నారని, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిని ఉపేక్షించరాదని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

## విద్యా కమిషన్ వాఖ్యలు సరైనవి కావు

**కొడంగల్, మార్చి 1, ప్రభాతవార్త :** విద్యా కమీషన్ వాఖ్యలు సరైనవి కావని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఆయన కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడారు. టీచర్లకు జీతాలు ఎక్కువ అని రాయడం సమాజంలో ఉపా ధ్యాయులను కించపరచడం లాంటిది అని ఉపాధ్యాయ ఉద్యోగుల జీతభత్యాలు తెలంగాణ విద్యా కమీషనర్ పరిధిలో ఉండవన్న విషయం విద్యా కమిషన్‌కు తెలియక పోవడం బాధాకరమని పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త :** దేవరయాంజాల్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌లోని ఆ పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన విచ్చేసి ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలపై రూపొందించిన నమూనాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు ఆకర్షణీయంగా నిలిచినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించటానికి విజ్ఞాన ప్రదర్శనలు దోహద పడుతాయని బి.జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నీరజా మైకల్, రామాలయ మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆ పాఠశాల విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు కూడ పాల్గొని వారిని ప్రోత్సహించారు. తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్‌డే సందర్భంగ సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిద సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించటం జరిగింది. అదే విధంగా వ్యాసరచన, చిత్రలేఖణం,క్విజ్ పోటీలను కూడ నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇలాంటి దినోత్సవాలు జరుపుకోవటం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ వైఖ రులు, శాస్త్ర దృక్పథం సృజనాత్మకత, పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు నాగమణి, తిరుమలేశ్, సత్తిరెడ్డి, మహేశ్, వనజ, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, పద్మ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**ఆకట్టుకున్న విజ్ఞానశాస్త్ర ప్రదర్శన**

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు దోహదం చేస్తాయని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ కరీంగూడలోని మినార్వా పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని స్కూల్ ప్రిన్సి పాల్ అనురాధతో కలిసి ప్రదర్శనను తిలకించి నమునాలపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి యంత్రాలు, ప్లాస్టిక్ రహిత నమునాలు, విద్యుత్‌తయారీ, రోబోటిక్స్, మొక్కల పెరు గుదల, వాతావరణ కాలుష్యం, సాంప్రదాయేతర ఇంధన వనరులపై విద్యార్థులు పలు నమునాలను తయారు చేసి చూపించారు. స్కూల్ డైరక్టర్ రవికుమార్‌యాదవ్ బోర్డు సభ్యులు సూర్యప్రకాష్‌యాదవ్, చంద్రప్రకాష్‌యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రేసు లక్ష్మారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నమునాలను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ అనూరాధ

## ఎస్ఎంఏ బాధిత బాలుడికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎస్ఎంఏ టైప్-2 కండరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న బాలుడు ఆర్యన్ష్‌కు మండల టిడిపి మాజీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ కెఎల్ఆర్‌నగర్‌లో ఉంటున్న కాసుల కిరణ్, నవీన దంపతుల 22 నెలల కుమారుడు ఆర్యన్ష్‌కు ఎస్ఎంఏ అరుదైన వ్యాధి సోకి వైద్యం చేయించడానికి తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈబాలుడి చికిత్స అందించడానికి రూ.16 కోట్లు, 9 కోట్లు, ట్రయల్ ఉన్న కోటిన్నర విలువ చేసే ఇంజక్షన్లలో ఏదో ఒకటి అవసరం కాగా అందుకోసం తల్లిదండ్రులు దాతల సహకారం కోరుతున్నారు. ఈబాలుడి వ్యాధికి చికిత్స అందించేందుకు స్పందించి తన వంతుగా ఘణాపూర్ మాజీ సర్పంచ్-మాజీ మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ రూ.5,000లు అందజేశారు. కెఎల్ఆర్‌నగర్‌లో కిరణ్, నవీన దంపతులతో మాట్లాడి వారి కుమారుడి చికిత్స కోసం ఆయన ఆర్థికసాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్యన్ష్‌ను ఆయువును కాపాడేందుకు తమ వంతు విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మాదిగ అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**వికారాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన మాదిగ అమర వీరులను ప్రతి మాదిగ బిడ్డ మదిలో నిలుపుకోవాలని మాహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ అన్నారు. ఆదివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ లో మాదిగ అమర వీరులకు నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా మహిళా నాయకురాలు పుష్ప రాణి, సునీత కేశపల్లి, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, రాజు వెంకటయ్య, ఎంఆర్‌పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్, ధరూర్ మండల ఇన్చార్జి పి.నందు, సీనియర్ నాయకులు అనంతయ్య, ఎంఈఎఫ్ నాయకులు మెతుకు నర్సిములు, ఆర్టీసీ కార్మిక నాయకులు బోడ అనంతయ్య, శ్రీకాంత్ మహిళా నాయకులు మంజుల పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చైర్మన్, కౌన్సిలర్‌లకు సన్మానం

కొడంగల్ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త : కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి 5వ వార్డులో ఆదివారం మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కౌన్సిలర్‌లను సన్మానించారు. 5వ వార్డులో చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, కౌన్సిలర్‌లు బాలమ్మ, సయ్యద్ హమీద్ అలీ, బత్తుల అనిత, సుష్మ దామోదర్ తదితరులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములగుట్ట ఆలయ కమిటీ చైర్మన్‌గా చిత్తయ్యగౌడ్

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ గ్రామ రాములగుట్ట ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా చిత్తయ్యగౌడ్ ఎన్నికయ్యారు. అయితే అధ్యక్ష పదవికి ఆరుమంది పోటీ పడటంతో డ్రా పద్దతి నిర్వహించగా దానిలో చిత్తయ్యగౌడ్ పేరు రావటంతో చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ రాములగుట్ట ఆలయ ప్రాంగణంలో కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. త్వరలో శ్రీరామనవమి వస్తున్నందున రాములగుట్ట ఆలయ కమిటీకి చైర్మన్‌ను, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అయితే కమిటీ అధ్యక్ష పదవికి 25వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి ఆరుమంది పోటీ పడగా డ్రా పద్దతిలో ఇక చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహించాలని నిర్ణయించారు. ఈ డ్రాను కౌన్సిలర్ భర్త చిన్నలచ్చ శ్రీనివాస్ చేత తీయించగా ఆ డ్రాలో చిత్తయ్యగౌడ్ పేరు వెళ్లటంతో ఆయనను అధ్యక్ష పదవికి ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఆ తరువాత మిగతా పదవులకు జరిగిన ఎన్నికలో ఉపాధ్యక్షులుగా మ్యాడబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్‌కుమార్, కోశాధికారిగా లగిశెట్టి అరుణ్, సంయుక్త కార్యదర్శిగా తోటప్రవీణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా తమ్మలి నాగరాజు పంతులు వ్యవరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని గ్రామ పెద్దలు, యువకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, మాజీ సర్పంచు సింగం అంజనేయులు, మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మాజీ ఉపసర్పంచులు కటికెల వైద్యనాథ్, మాడబోయిన రామకృష్ణ, గ్రామ పెద్దలు చిన్నలచ్చ శ్రీనివాస్‌గౌడ్, సింగం జైహింద్, బండి జగన్నాథం, క్యాతం మధుకృష్ణ, కిసరి నర్సింలు, కటికెల వెంకటస్వామి, బండి రవీందర్, శంకర్, బాలేశ్, గోపి, సాయిశ్రీనివాస్‌చారి, శ్రీశైలం, కరుణాకర్, వంశీ, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.


అభినందిస్తున్న గ్రామ పెద్దలు


అన్నదానం నిర్వహిస్తున్న మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరిండెంట్ భీమిరెడ్డి అనురాధ

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త :** ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయం ఆ ఆలయంలలో మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరిండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుందరెడ్డి ప్రత్యేక పూజలు చేసి ఆ తరువాత ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలో పురాతన కాలం నాటి అక్కన్న,మాదన్నల ఆలయం శ్రీవిష్ణు, శివాలయంలో భీమిరెడ్డి అనురాధ ముకుందరెడ్డిల కుమార్తె గౌతమి ప్రియా పుట్టిన రోజును పురస్కరించుకుని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆ అన్నదాతలను ఆలయ చైర్మన్ ఆడువు ఉమామహేశ్వరి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, నాయకులు పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్ల ప్రభాకర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, వెంకటగిరి ప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 506 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త :** నగరంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి, ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 506 మంది వాహనదారులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో 401 ద్విచక్ర వాహనదారులు,47ఆటోలు, 58 ఇతర వాహనదారులు ఉన్నాయి. తనిఖీల్లో వెల్లడైన మద్యం స్థాయిల ఆధారంగా కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డెవిస్ తెలిపారు.

## మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**కొడంగల్ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొడంగల్ పట్టణంలోని కన్యాక పరమేశ్వరి ఆలయ ఆవరణలో వికారాబాద్ జిల్లాలోని మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కె.శివకుమార్‌గుప్త, మహాసభ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి బాలేశం గుప్త ఆధ్వర్యంలో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ సత్యనాథం, రాఘవేందర్, బాదం అనురాధ, పరిగి మున్సిపల్ కౌన్సిలర్ బాదం శ్రీనివాస్ అఖిలను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోట్రికె విజయలక్ష్మి, యాష్కీ శిరీష, లక్ష్మణ్‌గుప్త, సరఫ్ శ్రీనివాస్, మధుసూదన్ గుప్త, వీరేశం, వేముల కిరణ్, యాష్కి సునీల్, శ్రీనివాస్, తిప్పయ్య, కటకం వీరేందర్, ఆలంపల్లి శ్రీనివాస్, వినోద్, కోట్రికె శ్రీనివాస్, నీలా విశ్వనాథం, ఎల్లయ్య, కటకం వెంకటేశ్, గౌరీ, చిదిరి వీరన్న, పవన్‌కుమార్, శేఖర్, మధు, స్వాతి, సవిత, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**దుద్యాల్, మార్చి 1, ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న అభివృద్ధి ప నుల ఎ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ఎ, కాంట్రాక్టర్ల ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. హకీం పేట్‌లో ఏర్పాటు చేయబోయే ఎడ్యుకే షనల్ హబ్ నిర్మాణం యొక్క ప్లాన్‌ను పరిశీలించారు. ఆర్అండ్‌బి ద్వారా చేపట్టే ప నుల ఎ వెటర్నరీ, వైద్య కళాశాలకు సంబంధించిన ప నుల ఎ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. హకీంపేట్ రోడ్డు నిర్మాణం, దుద్యాల్ మండలానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్ నిర్మాణ ప నుల ఎ పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి ప నులలో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వేసవికాలం ఉన్నందున తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ సుదర్శన్, ఆర్అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎడ్యుకేషనల్ హబ్ ఈఈ, డిఈ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి

## వెంకటదాసు కీర్తనలకు విశేష స్పందన

**ధారూరు, మార్చి 1, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) హిందూ ధార్మిక సంస్థ ఆహ్వానం మేరకు ధారూర్ మండలం కుక్కింద గ్రామానికి చెందిన హ నుమాన్ భజన బృందం ఆదివారం తిరుమల క్షేత్రంలో హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైభవాన్ని చాటిచెప్పే కీర్తనలతో పాటు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రాకంచెర్ల వెంకటదాసుల రచించిన కీర్తనల ఎ ఈ బృందం ఆలపిస్తుంటే తిరుమలకు విచ్చేసిన శ్రోతలు, భక్తులు ఎంతో ఉత్సాహంతో ఆధ్యాత్మిక తన్మయత్వానికి లోనయ్యారు. సాక్షాత్తు ఆ శ్రీనివా సుని సన్నిధిలో ప్రదర్శన ఇచ్చే గొప్ప అవకాశాన్ని తమ కుక్కింద హ నుమాన్ భజన బృందానికి కల్పించినందుకు టీటీడీ యంత్రాం గానికి బృందం అధ్యక్షులు జంగం కుమారస్వామి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య పంతులు, శివయ్య చారి పంతులు, పెంటయ్య, కిష్టయ్య, సుధాకర్, నారాయణ, వెంక టయ్య, కార్తీక్ చారి, శ్యామయ్య, నందు, శంకరయ్య, రవీందర్, వెంకటయ్య, యాదయ్య తదితరులు పాల్గొని తమ గాన మాధుర్యంతో భక్తుల ను అలరించారు.


సంకీర్తన చేస్తున్న కుక్కింద భక్తులు

## సైన్స్ అంటే పుస్తకాల్లో ఉండే పాఠం మాత్రమే కాదు

**దౌల్తాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలం గోకఫస్లావాద్ గ్రామంలోని ఫైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం నేషనల్ సైన్స్‌డే సందర్భంగా వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ భారతీయ శాత్రవెత్త సివి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న రోజును స్మరించుకుంటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయరాసు మాట్లాడుతూ..సైన్స్ అంటే కేవలం పుస్తకాల్లో ఉండే పాఠం మాత్రమే కాదని, అది మన చుట్టూ వున్న ప్రపంచం అని అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని పాఠశాల యాజమాన్యం పెర్కొన్నారు.సైన్స్ మన నిత్య జీవితంలో ఎంత ప్రాముఖ్యమైనదో ఉఫాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.మూఢ నమ్మకాలను వీడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవార్చుకోవాలని ఈ సంధర్బంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీరేశం,డైరెక్టర్ సుధాకర్, ఉఫాధ్యాయులు జగదీశ్వర్, రాజ్‌కమల్, అబ్దుల్ రహమాన్,శ్రీనివాస్, నర్సిములు,శ్వేత, ఫేలినఫాఫీ,మాధవి, నజీమా, మంజుల,మహాలక్ష్మి, దివ్య, భువనేశ్వరి, గోవిందమ్మ, సానియా, ఆసీయా, అరుణ, కవిత, అనిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్

## పేద కుటుంబానికి సాయం అందిస్తా

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త :** పేద కుటుంబానికి అండగా ఉంటానని మేడ్చల్ మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ అన్నాడు. మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపం ఎల్లమ్మ గుడి వద్ద పిట్టల లక్ష్మి కూతురు నందిని (3) మృతి చెందగా ఆ కుటుంబాన్ని మణికంఠ పరామర్శించడానికి వెళ్లాడు. చికిత్సకు డబ్బులు లేక అనారోగ్యం పాలైన ఆ పసిపాప మృతి చెందిందన్న విషయాన్ని తెలుసుకున్న అతను ఆ పేద కుటుంబానికి తన వంతు సహాయం అందజేసి అండగా ఉంటానని హామి ఇచ్చాడు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి ఆసరా

**కొడంగల్, మార్చి1 ప్రభాతవార్త :** మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. అమ్మనాన్న ఫౌండేషన్ ప్రతినిధులు. ఫౌండేషన్ ప్రతినిధులు గుంటూరుకు చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి కొడంగల్‌లో రోడ్లపై తిరుగుతూ పోలీసుల కంటపడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అమ్మానాన్న ఫౌండేషన్ ప్రతినిధులకు సమాచారం అందించారు. దీంతో ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, చంద్రులు మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని చేరదీశారు. అనంతరం కొత్త బట్టలు అందించి ఆశ్రయం కల్పించారు. అతిడి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని అతిడిని ఇంటికి చేర్పించారు. ఈ సందర్బంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి మతిస్థిమితం కోల్పోయిన వారు ఎక్కడైనా కనిపిస్తే చేరదీసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడమే లక్ష్యంగా భావిస్తు ఇలాంటి నాధలు ఎక్కడైనా కనిపిస్తే తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## నేరాల నియంత్రణ కోసం విజిబుల్ పోలీసింగ్

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త :** నేరాల నియంత్రణ కోసం ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్య పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్కపల్లిలోని మార్కెట్ రోడ్డులో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. వాహనాల తనిఖీలు చేస్తూ అనుమానితులను వివరాలు అడిగి తెలుసుకోవటం వంటివి ఆరా తీశారు. ఈ సందర్భంగా జీనోమ్‌వ్యాలీ పిఎస్ సిఐ గోపగాని గురువయ్య మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎలాంటి నేరాలు జరగకుండ ఉండటానికి ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గురువయ్యతో పాటు ఎఎస్ఐ డి.వెంకటేశ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై..

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువులో ఆదివారం తేలిన వ్యక్తి మృతదేహన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ పోలీసులు చెరువు నుంచి శవాన్ని బయటకు తీయించి వివరాలు సేకరించారు. మృతుడు హైదరాబాద్ మలక్‌పేట్ ముసురాంబాగ్ ప్రశాంత్‌నగర్ వందర్ రెసిడెన్సికు చెందిన సచిన్ అనిల్ దేశ్‌పాండే (38) గా గుర్తించారు. ప్రైవేటు ఉద్యోగం చేసే సచిన్ అనిల్ దేశ్‌పాండే గత నెల 24న ముసురాంబాగ్‌లోని తన ఇంటి నుంచి వెళ్లిపోయి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ లక్ష్మినారాయణ చెరువు వద్దకు బైక్‌పై వచ్చాడు. చెరువు కట్ట తూము వద్ద బైక్ నిలిపివేసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు మలక్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యిందని ఆర్థిక, అనారోగ్య సమస్యలతోనే పాండే ఆత్మహత్యకు పాల్పడ్డారనే సమాచారంతో పోలీసులు మృతదేహం కోసం హైడ్రా డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది సహాయంతో గాలించినా శవం లభించలేదు. ఆదివారం మర్రిపల్లిగూడ సమీపంలోని లునా కాస ఫాంహౌస్ దగ్గర చెరువు ఒడ్డుకు మృతదేహం కొట్టుకురావడంతో పోలీసులు పాండేగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.


రేణుక ఎల్లమ్మ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణం

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ అంకుశాపూర్‌లో ఆదివారం శ్రీమల్లిఖార్జునస్వామి రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా స్వామి, అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం పుట్ట కమ్ముట, గంగకు వెళ్లుట, ఒగ్గుకథ నిర్వహించగా ఆదివారం ఉత్సవాలలో భాగంగా శ్రీమల్లిఖార్జునస్వామి, రేణుక ఎల్లమ్మ ఉత్సవ మూర్తులకు అర్చకులు, ఒగ్గు కళాకారుల మంత్రోచ్చారణాల మధ్య కళ్యాణం జరిపించారు. అనంతరం అగ్నిగుండాలు, గొలుసు తెంపుట, అన్నప్రసాద వితరణ, రాత్రి ఒగ్గు కథ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణం తిలకించి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. సోమవారం ఎల్లమ్మ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటామని యాదవ సంఘం సభ్యులు తెలిపారు.

## విద్య ఒక్కటే శక్తివంతమైన ఆయుధం

**కొత్తూరు, మార్చి 1, ప్రభాతవార్త :** కొత్తూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ సైన్స్ మోడరన్ స్కూల్ 7వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ వీరమోని శివకుమార్, ప్రిన్సిపాల్ విరమోని అక్షిత శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వీర్లపల్లి శంకర్ హాజరై, స్థానిక కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో తమ జీవితాలను చక్కదిద్దుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలు, పేదరికాన్ని తొలగించడానికి విద్య ఒక్కటే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ వేషధారణలో చిన్నారులు ప్రదర్శించిన జానపద, దేశభక్తి, ఆధునిక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి ప్రదర్శనకు తల్లిదండ్రులు హర్షధ్వానాలు చేస్తూ అభినందనలు తెలిపారు. చిన్నారుల ప్రతిభకు వేదికపై నిలువెల్లా చప్పట్ల వర్షం కురిసింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, కుమార్ స్వామి, చిల్కమరి నరసింహ, ఇన్స్పెక్టర్ నరసయ్య, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, సిద్దు మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు డ్రైవర్ హల్‌చల్

**గచ్చిబౌలి, మార్చి 1 ప్రభాతవార్త :** పట్టపగలే ఐటి కారిడార్‌లో ఓ మందుబాబు తన ఖరీదైన బెంజ్ కారుతో రెచ్చిపోయి వీరంగం సృష్టించాడు. మొదట విప్రో సర్కిల్ వద్ద ఓ కారు, ద్విచక్రవా హనాన్ని కారుతో ఢీకొట్టిన మందుబాబు అక్కడి నుంచి పరార య్యా డు. ట్రిపుల్‌ఐటీ చౌరస్తా వద్ద కారును గమనించి అడ్డుకునేందుకు ప్రయత్నించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ మీదకు కారును దూకించాడు. కానిస్టేబుల్ కారు మీద ఎగిరిపడి బ్యానెట్ పట్టుకోగా, మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ కిలోమీటరు దూరం కారును ఆపకుండా పరుగులు పెట్టించాడు. తోటి వాహనదారులు కారును అడ్డుకొని కానిస్టేబుల్‌ను రక్షించడంతో పాటు నిందితుడిని పోలీసులకు అప్పగించారు.

